విశాలాంధ్ర కృష్ణా జిల్లా

మహర్షి వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శం : కలెక్టర్

విశాలాంధ్ర-మచిలీపట్నం : రామాయణాన్ని మహా అద్భుత కావ్యంగా మలిచి జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహోన్నత వ్యక్తి, మహర్షి వాల్మీకి అని కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజా బాబు కీర్తించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ ఎదుట వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వాల్మీకి జయంతి ఉత్సవాలలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత కలెక్టర్ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పుణ్య భూమి, కర్మ భూమి మన భారత దేశమని రామాయణం మన పూజ్య గ్రంథమని అలాంటి గ్రంథాన్ని రచించిన మహర్షి వాల్మీకి పూజ్యనీయులన్నారు. ఎప్పుడో ఎన్నో వేల సంవత్సరాల క్రితమే జ్ఞానం అనేది ఎవరో ఒకరి సొత్తు కాదని, కృషి చేస్తే జ్ఞాన సముపార్జన ఎవరికైనా సాధ్యమేనని, అది బోయ సామాజిక వర్గానికి చెందిన మహర్షి వాల్మీకి విషయంలో కచ్చితంగా నిరూపితమైందని కలెక్టర్ అన్నారు. వాల్మీకి మహర్షి జీవితం విశ్వ మానవాళికి ఆదర్శనీయమని,వాల్మీకి మహర్షి జయంతి శుభాకాంక్షలు జిల్లా వాసులందరికీ తెలియజేస్తున్నట్లు కలెక్టర్ పి.రాజాబాబు ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ,సాధికార అధికారి ఏ. శ్రీనివాసరావు , బీసీ కార్పొరేషన్ ఏఈఓ కె. రాజేంద్ర బాబు, బీసీ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఇందిరా, పలువురు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, బీసీ కార్పొరేషన్, బీసీ వెల్ఫేర్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

నియంత పాలనకు చెల్లు

విశాలాంధ్ర-మచిలీపట్నం : మచిలీపట్నంలో అభివృద్ధి కుంటుపడిందని తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి పనులకు పేర్ని నాని అడ్డుపడుతున్నారని, సొంత పార్టీ ఎంపీ ఆదేశాలకే మచిలీపట్నం మున్సిపాలిటీలో దిక్కులేని పరిస్థితి ఎదురవుతుందని వారు అన్నారు. మచిలీపట్నంలో ఇల్లు కొనాలన్నా, అమ్మాలన్నా, నిర్మాణం చేయాలన్నా పేర్ని నానికి టాక్స్ కట్టాల్సిందేనని, రాజా సెంటర్ లో బారికేడ్లు పెట్టి రక్షస ఆనందం పేర్ని నాని పొందుతున్నారని వారు వెల్లడించారు. రాష్ట్రంలో జగన్ నియంత పాలన సాగిస్తూ రాష్ట్రాన్ని మరో 30 ఏళ్లు వెనక్కు తీసుకువెళ్లారని, బందరు లో కూడా పేర్ని నాని ఒక నియంతగా వ్యవహరిస్తూ అభివృద్ధి నిరోధకుడిగా మారిపోయాడాని, సొంత పార్టీ ఎంపీ, వారి అనుయాయులు చెప్పడం నిజం కాదా అని వారు ప్రశ్నించారు. అందరి ముందు కార్పొరేటర్లు అంతా సమానమే కానీ జరిగేది మాత్రం మా ఫోన్లు కూడా అధికారులు లిఫ్ట్ చేయరు ఎందుకంటే పేర్ని నాని ఊరుకోడు, సొంత ఎంపీ కె బందరు మున్సిపాలిటీలో దిక్కు లేకుండా పోయిందని, తెలుగుదేశం పార్టీ హయాంలో అమృత పథకం కింద బందరు డ్రైనేజీ మొత్తం ప్రణాళిక ప్రకారం నిర్మాణం చేబడితే ప్రభుత్వం మారగానే ఎక్కడ కొల్లు రవీంద్రకి కొనకళ్ళ నారాయణకి పేరు వస్తుందో అని ఆపనులు ఆపివేయడాన్ని వారు విమర్శించారు. డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య భవన నిర్మాణానికి యూనియన్ బ్యాంకు 40 కోట్ల రూపాయలు కేటాయించి, ప్రభుత్వం అనుమతి ఇచ్చి సంవత్సర కాలం గడిచిన మున్సిపల్ అధికారులు మాత్రం అనుమతి ఇవ్వడం లేదని, ఎందుకంటే పేర్ని నానికి ఇష్టం లేదు కాబట్టి? ఈ కార్యక్రమంలోచిత్తజల్లు రాము, దేవరపల్లి అనిత, దింటకుర్తి సుధాకర్ బాబు మాట్లాడిన వారిలో ఉన్నారు.

చివరి పంటకి నీరందించాలి

విశాలాంధ్ర-ఉంగుటూరు : చివరి పంట భూమికి నీరు అందించాలని కౌలు సంఘం రాష్ట్ర కార్యదర్శి పి జమలయ్య రాష్ట ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉంగుటూరు మండలంలోని తెల్లప్రోలు, సిరివాడ గ్రామాలలో ఎండి పోయిన పంటలను శనివారం జమలయ్య, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు, రైతు సంఘం నాయకులు ముక్కమాల ఉమామహేశ్వరరావు, శనగలు సుబ్బారెడ్డి తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ పోలవరం కాల్వ లిఫ్ట్ ద్వారా పంట పొలాలకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. వరి పంట పొట్ట దశలో ఉందని, ఇప్పటినుంచి పంటకు నాలుగుసార్లు తడపాల్సి ఉందని, ఏలూరు కాల్వ మూడు రోజులకు ఒక్కసారి నీరు విడుదల చేయటంతో పంట కాలువ పక్కనున్న చేలు తడవటానికి సరిపోతుందని, చివరి భూములకు నీరు అందక పొలాలు ఎడిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఇంజెన్లు పెట్టి తడుపుదామన్న కాలువలో నీరులేదని అన్నారు. ప్రభుత్వం రైతులు నష్టపోకముందే నీరు అదించి, చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వెంగళ్ల శివయ్య, పడమట నరేష్. వై నాగరాజు, టి శివరామకృష్ణ, కె బెనర్జీ, సిహెచ్ వెంకటేశ్వరరావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో నూరుశాతం ఈకేవైసీ

విశాలాంధ్ర-మచిలీపట్నం : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె ఎస్ జవహర్ రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్లతో సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వ్యవసాయం, కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు, పంట రుణాల జారీ, ఈ క్రాప్ బుకింగ్, చిన్న మధ్య తరహా పరిశ్రమల స్థాపన, ప్రాధాన్యత భవనాల నిర్మాణ ప్రగతి, స్వామిత్వ, జలజీవన్ మిషన్, గృహ నిర్మాణం-జగనన్న కాలనీలలో ఆర్చిల నిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జిల్లా ప్రగతి వివరిస్తూ జిల్లాలో ఇప్పటివరకు 57,889 మంది కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. అర్హులైన కౌలు రైతులకు ఈ ఏడాది 237 కోట్ల రూపాయలు పంట రుణాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. జిల్లాలో ఈ క్రాప్ బుకింగ్ ప్రగతికి సంబంధించి ఈకేవైసీ నూరు శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. 'స్వామిత్వ' కార్యక్రమం క్రింద 115 గ్రామాల్లో గ్రౌండ్ ట్రోతింగ్ , 47 గ్రామాల్లో గ్రౌండ్ వాలిడేషన్ 14 గ్రామాల్లో 13వ నోటిఫికేషన్ జారీ, 11గ్రామాల్లో ఫైనల్ ఆర్ ఓ ఆర్ జారీ చేసినట్లు తెలిపారు. గృహ నిర్మాణ ప్రగతికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల గృహాల పూర్తి లక్ష్యంతో జిల్లాలో ఇప్పటివరకు నిర్మాణం పూర్తి అయిన 22, 598 గృహాల్లో 20,610 గృహాలకు విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ డిఆర్వో పెద్ది రోజా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

మచిలీపట్నం అభివృద్ధికి కృషి : మేయర్

విశాలాంధ్ర-మచిలీపట్నం : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద మంజూరైన ప్రత్యేక నిధులతో మచిలీపట్నం నగర అభివృద్ధికి కృషి చేస్తున్నామని మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ అన్నారు. స్థానిక 19వ డివిజన్ కు మంజూరైన రూ.20లక్షలతో పలు అభివృద్ధి పనులకు శనివారం మేయర్ సీసీ రోడ్లతో పాటు డ్రైన్ల నిర్మాణ పనులను ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తుందని ఆమె అన్నారు. ఏ రాష్ట్రంలో లేనంతగా ఏపీలో ప్రభుత్వ పథకాలు అమలవుతున్నాయని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువ నాయకుడు పేర్ని కృష్ణమూర్తి,మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ , డిప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల రక్షణకై ఎందరో పోలీసులు అమరులయ్యారు : ఎస్పీ

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రజల రక్షణకై, ఆసాంఘిక శక్తుల అణచివేతలో ఎందరో పోలీసులు తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులయ్యారని జిల్లా ఎస్పీ పి జాషువా అన్నారు. శనివారం అమరులైన పోలీస్ వారి యొక్క త్యాగాలను స్మరించుకుంటూ ఈనెల 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహించుకోవడం జరుగుతుంది. అందులో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో గల స్పందన సమావేశ మందిరం నందు మెగా రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ పి.జాషువా రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భూమి మీద ప్రత్యామ్నాయంగా తయారు చేయలేనివి ఏదైనా ఉన్నదంటే అది మానవ రక్తమేనని, అలాంటి రక్తం సమయానికి అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. అలాంటి ప్రత్యామ్నాయం లేని రక్తం దానం చేయడానికి ఉత్సాహం కనబరుస్తున్న పోలీస్ సిబ్బందికీ అభినందనలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. రక్తదానం చేస్తున్న పోలీసు అధికారులను సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం స్వాడ్ టీం సిబ్బందితో మాట్లాడి వారి విధుల గూర్చి అడిగి తెలుసుకున్నారు. రక్తదానం చేసిన పోలీస్ సిబ్బందికి ఎస్పీ చేతుల మీదుగా పండ్ల రసాలు అందజేశారు. అనంతరం ప్రతి ఒక్కరికి రక్తదానం చేసినట్లుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆర్ శ్రీ హరి బాబు, ఏ ఆర్ అడిషనల్ ఎస్పి ఎస్ వి డి ప్రసాద్, బందరు డిఎస్పి వై మాధవ రెడ్డి, ఏ ఆర్ డి ఎస్ పి వెంకటేశ్వరరావు, ఇన్స్పెక్టర్లు , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, డాక్టర్ బాలసుబ్రమణ్యం, ఇతర వైద్య సిబ్బంది, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ సహకార సంఘాల సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-చల్లపల్లి : రైతు లకు వ్యవసాయ పరపతి సహకార సంఘాలు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు కొనియాడారు. కృష్ణాజిల్లా, చల్లపల్లి మండలం లోని వక్కలగడ్డ ప్రాథమిక సహకార పరపతి సంఘం జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసలు అందుకున్న సందర్భంగా సొసైటీ అధ్యక్షులు హనుమానుల సురేంద్ర నాథ్ బెనర్జీ,ఇతర పాలకవర్గ సభ్యులను సురేష్ బాబు అభినందించారు. ఈ సంద ర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ రైతుల వ్యవసాయా నికి సహకరిస్తూ, వ్యవసాయ ఉత్పత్తులను నిల్వచేసు కోవటానికి చేయూతనిస్తూ సొసైటీ అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని తెలిపారు. వక్కలగడ్డ సొసైటీ పనితీరు రాష్ట్రంలో ఇతర వ్యవసాయ సొసైటీలకు స్ఫూర్తినిచ్చేదిగా ఉందన్నారు. ఈ సందర్భంగా సొసైటీ పాలకవర్గాన్ని సురేష్ బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నేత చింతల శ్రీనివాస్, సొసైటీ కార్యదర్శి పి.వెంకటేష్ బాబు, రిటైర్డ్ కార్యదర్శి అల్లూరి బాబురావు, సిబ్బంది మట్టా వెంకటేశ్వరరావు, మోతుకూరి నారాయణరావు, మట్టా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రభుత్వం : కొనకళ్ల

విశాలాంధ్ర-పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం పామర్రు పాలసీతల కేంద్రంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వర్లకుమార్ రాజా అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ కొణకళ్ళ నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రగతి కోసం, టిడిపి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిందని ఆయన గుర్తు చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలతో వైసిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి పాలన ప్రస్తుతం కొనసాగుతుందని ప్రభుత్వాన్ని విమర్శించారు. టిడిపి పాలనలో పరిశ్రమలు, యువతకు అనేక ఉద్యోగ అవకాశాలు చంద్రబాబు కల్పించారని ఆయన వివరించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిడిపిని అధికారంలోకి తెచ్చేందుకు ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తలు శక్తికి మించి పనిచేయాల్సిన అవసరం వచ్చిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెదపారుపూడి టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, అప్పికట్ల సమీరా,సొంగా రమేష్, 5 మండలాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై కళాకారులకు అవగాహన

విశాలాంధ్ర-గూడూరు: వాసవ్య మహిళా మండలి విజయవాడ వారు హెచ్ సి ఎల్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో కలంకారి, నేత కార్మికులకు ప్రత్యేకించి మహిళలకు కలంకారి కళలను అభివృద్ధి చేసేందుకు నైపుణ్యత శిక్షణ కార్యక్రమాలు కొత్త డిజైన్లలో మరియు మార్కెటింగ్‌లో నైపుణ్యాలు కల్పించేందుకు నాలుగు నెలలుగా కప్పలదొడ్డి ఆకులమన్నాడు పోలవరం గ్రామాలలో పనిచేస్తుంది. 54 సంవత్సరాలుగా మహిళల అభివృద్ధికి తోడ్పాటు అందించిన వాసవ్య మహిళా మండలి (విజయవాడ) మన గూడూరు మండలంలో కలంకారి అభివృద్ధి కొరకు హెచ్సీఎల్ ఫౌండేషన్ వారి సహకారంతో చేతి వృత్తుల వారికి, వారి జీవనోపాధి మెరుగుపరచడం కోసం పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అందులో భాగంగా కప్పలదొడ్డి గ్రామంలో అరుణ శ్రీ సొసైటీ సమీపంలో కలంకారి పనిచేస్తున్న కళాకారులకు ఆర్థిక అక్షరాస్యత, వ్యాపార నిర్వహణ, బ్యాంకు సేవల ఉపయోగం, ప్రభుత్వ పథకాలు, కేంద్ర ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలు, మరియు సైబర్ నేరాలు, ఫేక్ లోన్ యాప్ల వల్ల కలిగే నష్టాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో కలంకారీ యూనిట్ నిర్వాహకుడు నున్న శ్యామ్ ప్రసాద్, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి డి. అంజలీదేవి, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఎస్ చైతన్య జ్యోతి, వాసవ్య మహిళా మండలి కలంకారి క్లస్టర్ డెవలప్మెంట్ ఎక్జిక్యూటివ్ టీ.కేశవ పాల్గొన్నారు.

అంతిమ విజయం న్యాయానిదే-వర్ల

విశాలాంధ్ర-పమిడిముక్కల: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చేసే కుట్రలు కుతంత్రాలు చేధించుకుని ధర్మపోరాటం చేస్తున్న చంద్రబాబు కి విజయం చేకూరుతుందని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వర్ల కుమార రాజా అన్నారు.శనివారం మేదూరు శివారు ధూళిపూడిపాలెం లో తెదేపా చేపట్టిన "బాబు తో నేను" కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వర్ల మాట్లాడుతూ రాజకీయాలు శాశ్వతం కాదని ప్రజలకు చేసిన సేవలే ముఖ్యమని ఎవరు ఏమి చేశారో ప్రజలు గమనిస్తున్నారని, మన రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాక ఇతర దేశాల్లో కూడ చంద్రబాబు కి మద్దతుగా దీక్షలు చేసి వారి మద్దతు తెలుపుతున్నారని తెలిపారు.జగన్ రెడ్డి ,వారి ముఠాలు చేసే దౌర్జన్యాలకు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు కార్యదర్శి కె.బాబ్జి పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, మండల పార్టీ కన్వీనర్ సనకా కిరణ్ తెదేపా సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

రూరల్ మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ రూరల్ మండలం వలివర్తిపాడు గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యాక్రమాన్ని ఎంపిపి గద్దె పుష్పరాణి ప్రారంభించారు. ఈ సందర్బంగా అమె మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరు పూర్తి ఆరోగ్యం ఉండేందుకు మన ఇంటి వద్దకే ఆరోగ్య సిబ్బంది వచ్చి పరిక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.ఆంజనేయులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి, జడ్‌పిటిసి సభ్యులు గోళ్ళ రామకృష్ణ, గ్రామ ప్రత్యేక అధికారి డి.వెంకటేశ్వరరావు. ప్రజా ప్రతినిధులు, డాక్టర్లు, మెడికల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జాతికి సన్మార్గాన్ని నిర్ధేశించిన మహోన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి : ఎంపీపీ వెలివెల

విశాలాంధ్ర-బంటుమిల్లి :- రామాయణాన్ని మహా అద్భుత కావ్యంగా మలిచి జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహోన్నత వ్యక్తి,మహర్షి వాల్మీకి అని బంటుమిల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు వెలివెల చినబాబు కీర్తించారు. శనివారం మండల ప్రజాపరిషత్ కార్యలయం సమావేశ మందిరంలో వాల్మీకి జయంతి సందర్భంగ ఎంపిపి వెలివెల చినబాబు వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి వెలివెల చినబాబు మాట్లాడుతూ పుణ్య భూమి, కర్మ భూమి మన భారత దేశమని రామాయణం మన పూజ్య గ్రంథమని అలాంటి గ్రంథాన్ని రచించిన మహర్షి వాల్మీకి పూజ్యనీయులన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్వరం మర్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు పాలడుగుల బాబురావు, మలిశెట్టి రాజాబాబు, కార్యాలయ పరిపాలనాధికారి శర్మ ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబుని కాపాడుకోవాలి : యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో ఉంగుటూరు మండల టీడీపీ అధ్యక్షులు అరుమళ్ళ కృష్ణ రెడ్డి,అల్ల హనుక్ అధ్యక్షతన శనివారం నాడు గన్నవరం కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో పార్టీ సీనియర్ నాయకులు, గ్రామాల అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులతో పరిచయ సమావేశం నిర్వహించారు. అనంతరం యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, 5 కోట్ల మంది ప్రజల గుండెచప్పుడు మన చంద్రబాబుని కాపాడుకోవాలిసిన బాధ్యత మనందరిపైన ఉందని, చంద్రబాబుకు ఏదైనా జరిగితే సీఎం జగన్ బాధ్యత వహించాలంటూ పేర్కొన్నారు. ఈ సమావేశంలో 4మండల అధ్యక్షులు, దయాల రాజేశ్వరరావు, అరుమళ్ల కృష్ణ రెడ్డి, గొడ్డల రామారావు, ప్రధాన కార్యదర్శిలు పుట్టా సురేష్, బొడపాటి రవి, అల్ల హోనుక్, గన్నవరం నియోజవర్గ పరిశీలకులు వద్రాణం హరిబాబు నాయుడు,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, బీయల్ఓలు గ్రామాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలో రైతాంగం

విశాలాంధ్ర-చల్లపల్లి : సాగునీటి సమస్యలతో రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉన్నారని లక్ష్మీపురం ఎంపీటీసీ సభ్యుడు మాలెంపాటి శ్రీనివాసరావు తెలిపారు. చల్లపల్లి మండల పరిషత్ సమావేశం ఎంపీపీ కోట విజయ రాధిక అధ్యక్షతన శనివారం జరిగింది. నీటిపారుదలశాఖ సమీక్ష సమయంలో ఏఈ జనార్ధన్ మాట్లాతుండగా, ఎంపీటీసీ శ్రీనివాసరావు లేచి గ్రామాల్లో సాగునీటి సమస్యలు తెలియచేశారు. కేఈబీ కెనాలు విడుదల చేయాల్సిన సాగునీరు ఎంత, ఎంత విడుదల చేస్తున్నారని ప్రశ్నించారు. 1800 క్యూసెక్కులకు గాను, 900 క్యూసెక్కులు విడుదల చేస్తుంటే వ్యవసాయానికి కీలకమైన ఈ దశలో పంటలకు నీరు ఎలా అందుతుందన్నారు. కాలువలకు లెవల్ లేకపోవటంతో తూములకు నీరు అందటం లేదనీ, నీరులేక భూమి నెర్రులిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరా సైతం పూర్తిస్థాయిలో ఇవ్వటం లేదన్నారు. అకాలవర్షాలతో నాడు నాట్లు దెబ్బతింటే నేడు సాగునీరు సరిగా అందక వ్యవసాయం ప్రమాదంలో పడిందన్నారు. రైతులకు సాగునీటిని అందించలేనప్పుడు ప్రభుత్వ పరంగా క్రాప్ హాలిడే ప్రకటించినా రైతులం వ్యవసాయం చేయకుండా ఇంట్లో కూర్చునేవారమన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా మిల్లుల కేటాయింపు. ఇతర అంశాలపై చల్లపల్లి, మంగళాపురం సొసైటీ చైర్పర్సన్లు పాగోలు నాగ సీతారామారావు(ఫణి), పేరం నాగిరెడ్డిలు పలు సమస్యలు లేవనెత్తగా, తహసీల్దార్ కె. గోపాలకృష్ణ వారి సందేహాలు నివృత్తిచేశారు. మంగళాపురం సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు గ్రామానికి సంబంధించి పలు సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీపీ కోట విజయరాధిక, వైస్ ఎంపీపీ పిట్టు వెంకటేశ్వరమ్మ, ఎంపీడీవో సిహెచ్.చినరాట్నాలు, తహసీల్దార్ కె.గోపాలకృష్ణ, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి పాలకేంద్రంలో 2022-23 సంవత్సరానికి పాల ఉత్పత్తిదారులకు బోనస్ల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. సంఘ అధ్యక్షురాలు బెల్లంకొండ లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కృష్ణామిల్క్ యూనియన్ డైరెక్టర్ వేమూరి సాయి వెంకట రమణ ముఖ్య అతిథిగా పాల్గొని 200 మందికి రూ.2.40లక్షల820 బోనస్ ను పంపిణీ చేశారు. మేకావారిపాలెంలో సంఘ అధ్యక్షులు మేకా వెంకట నరసింహారావు అధ్యక్షతన 71 మందికి 1.13లక్షల 638 బోనస్ ను పంపిణీ చేశారు. అత్యధికంగా పాలు పోసిన మొదటి ముగ్గురు రైతులకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రస్ట్ బోర్డు సభ్యులు గోళ్ల పూర్ణమల్లికార్జునరావు, పామర్రు పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ చిట్టూరి దామోదర కృష్ణ గోపీనాథ్, సూపర్వైజర్ సురేష్, గొరిపర్తి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి లోని శ్రీ సిద్దేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్లో"నేటి సమాజంలో పోలీసుల పాత్ర"అంశంపై విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీల నిర్వహించి మొదటి మూడు స్థానాల్లో నెగ్గిన విజేతలను ప్రకటించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఎస్సై డి సందీప్ తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఎస్.ఎస్ .సాయికుమార్ కూచిపూడి సచివాలయ మహిళా పోలీస్ జీ భార్గవి, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'చంద్రగ్రహణం' సందర్భంగా దేవాలయాల మూసివేత

విశాలాంధ్ర-కూచిపూడి : శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం వేకువ జాము వరకు కొనసాగిన పాక్షిక చంద్రగ్రహణంతో మండలంలోని దేవాలయాలు మూసివేశారు. శనివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆదివారం ఉదయం 5 గంటల వరకు మూసివేసి అనంతరం సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని కూచిపూడి, పెదపూడి, అయ్యంకి, భట్లపెనుమర్రు, బార్లపూడి, మొవ్వ, మొవ్వపాలెం గూడపాడు పెదముత్తేవి, కోసూరు, కాజ, నిడుమోలు , మంత్రి పాలెం, చినముత్తేవి, తదితర గ్రామాలలో గల పెద్ద దేవాలయాలలో సాయంత్రం దీపారాధన అనంతరం మూసివేశారు

వాల్మీకిని స్మరించుకోవడం అదృష్టం : కమిషనర్

విశాలాంధ్ర-గుడివాడ : రామాయణాన్ని తన రచనల ద్వార ప్రజలకు తెలియజేసిన సృష్టి కర్త మహర్షి వాల్మీకిని సమ్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రంగారావుతో కలసి మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలే వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

విశాలాంధ్ర-గుడివాడ : శాంతి నిమిత్తం అన్నదానం చేయడం అభినందనీయమాని టిడిపి నాయకులు వెనిగండ్ల రాము అన్నారు. శనివారం స్థానిక దనియలపేటలోని పణవాశ్రమా లో స్థైర్యానంద సరస్వతి అధ్వర్యంలో దసరా శరన్నవరాత్రులు పూర్తయిన సందర్భంగా అమ్మవారి శాంతి నిమిత్తం పౌర్ణమిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెనిగండ్ల రాము పాల్గొని అన్నదానన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ భూముల్లోకి ఉప్పునీరు

విశాలాంధ్ర-నాగాయలంక : ఆరుగాలం శ్రమించి పంట పండించుకుంటూ సముద్రపు ఉప్పు నీరు పంట బోదుల్లోకి వచ్చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కృష్ణాజిల్లా నాగాయలంక మండలం కమ్మనమోలు గ్రామ పరిధిలో ని మూడు ఏ ఆయకట్టు ప్రాంతంలో సాగునీరు అందక పోగా విపరీతంగా వస్తున్న సముద్ర పోటుకు వ్యవసాయ పంట భోదు లోకి ఉప్పు నీళ్ళు వస్తున్నాయని,రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగు నీటి కొరత కారణం గా వంతుల వారి విధానం తో కాలవలోకి నీరు సరఫరా కాకపోవడం సముద్ర పు ఉప్పునీరు ఎదురు వస్తున్నాయని రైతుల ఆందోళన చెందుతున్నారు వంతుల వారి విధానంలో కూడా కాల్వ లోకి నీరు రాకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాయి. 20 రోజు నుంచి పొలాలకు నీరు అందక ఎండిపోతున్నాయని నీటి పారుదల శాఖ అధికారులు స్పందించి కాల్వ చివరి వరకు నీరు అందించి పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

ప్రకాష్ అవయవాలు దానం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో నిడుమోలు జాతీయ రహదారిపై రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందిన యువకుని అవయవ దానానికి కుటుంబ సభ్యులైన తల్లిదండ్రులు గారపాటి జ్యోతి, పండు బాబులు అంగీకరించడంతో మృతదేహాన్ని విజయవాడ ఆయుష్ ఆస్పత్రికి తరలించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. మొవ్వలో మండలంలోని చినముత్తేవి దళిత వాడకు చెందిన గారపాటి ప్రకాష్ (24) డీజే బాక్సు మైకు వ్యాపారం దీనిలో భాగంగానే బుధవారం ఒక కార్యక్రమంలో డిజె బాక్సులు ఆపరేట్ చేయడానికి వచ్చాడు. ఆ సమయంలోనిడుమోలులోని పెట్రోల్ బంకు సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా బందరు నుంచి విజయవాడ వెళ్లే ద్విచక్ర వాహన ఢీకొంది. ఈ ప్రమాదంలో తలకుతీవ్ర గాయాల పాలైన క్షతగాత్రుడిని బందరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ చనిపోయాడు. ప్రభుత్వాసుపత్రి సమాచారం మేరకు కూచిపూడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సమాచారంతో చినముత్తేవి దళితవాడ శోకసముద్రంలో మునిగింది. చనిపోయిన ప్రకాష్‌కు సంవత్సరక్రితం వివాహమైంది.

సినీ స్వర సుమ సౌరభం చిత్ర గీతాలాపనం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : రమణ కల్చరల్ ఆర్ట్స్, గణేశ్ సేవా సమితి, జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కౌతా పూర్ణానందం సత్రం కళావేదికపై జరిగిన సినీ సంగీత విభావరి ఆద్యంతం ఆహూతులకు సినీ స్వర సుమ సౌరభాలను పరిమ ళభాలింప చేస్తూ సాగింది. గాయని గాయకులుగా స్వాతి, శివలీల, రత్నకుమారి, రమణపాత్రో, శాంతమూర్తి తదితరులు శృతిలయలను చక్కగా పోషించుకుంటూ చిత్ర గీతాల సాహిత్యంలోని భావాన్ని శ్రోతలకందిస్తూ భావ రసాత్మకంగా పాడి వినిపించారు. వీరికి కీ బోర్డు తో రవి, ప్యాడ్స్ తో ప్రవీణ్, జాజ్ తో రామ్ కుమార్, తబలాతో బాలాజీ, చిట్టిబాబులు వారి అనుభవాన్ని చాటుకుంటూ నిండుగా సహకరించారు. ఊహలు గుసగుసలాడే, ఏమో ఏమో ఇది నాకేమో అయినది, నీ కొండకు నీవే రప్పించు, ఓ నెలరాజా వెన్నెల రాజా, ఆ నవ్వుల కోసమే నేను కలలు కన్నది, ఈనాటి ఈ హాయి, కిలకిల నవ్వులు వంటి పాటలను రసరమ్యంగా పాడి వినిపించారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

రాముని జీవిత చరిత్రను రామయణంగా రచించిన వాల్మీకి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : రాముడి జీవిత చరిత్రను రామాయణ మహాకావ్యంగా మలిచిన మహోన్నత వ్యక్తి వాల్మీకి మహర్షి అని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా స్థానిక జిల్లా జాయింట్ కలెక్టర్ విడిది కార్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి కలెక్టర్ శనివారం పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బందిపోటు అయిన వాల్మీకి బ్రహ్మ రుషిగా మారి రామాయణ కావ్యాన్ని రచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమాధికారి రుక్మాంగదయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షికి సీపీ నివాళి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శాలను బోధించే రామాయణ మహా కావ్యాన్ని లిఖించి అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమాన్ని శనివారం సీపీ కార్యాలయంలో నిర్వహించారు. సీపీ కాంతి రాణా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలను వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహర్షి వాల్మీకి బోయవాడిగా పుట్టి, వేటగాడిగా తన జీవితాన్ని ప్రారంభించి, ప్రపంచంలోనే మొట్టమొదటి ఇతిహాసం అయిన రామాయణాన్ని రచించి, ఆదికవిగా పరివర్తనం చెందిన మహర్షి వాల్మీకి జీవిత చరిత్రను గుర్తు చేసుకుంటూ పట్టుదల, కఠోర దీక్షతో ఏదైనా సాధించగలమని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ డీసీపీ విశాల్‌గున్ని, ఎస్‌బీ అధికారులు, సీపీవో అధికారులు పాల్గొన్నారు.

సంపాదక చక్రవర్తి రాఘవాచారికి నివాళులు

విశాలాంధ్ర-విజయవాడ : సంపాదక చక్రవర్తి విశాలాంధ్ర పూర్వ సంపాదకులు సి.రాఘవాచారికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ నివాళులర్పించారు. సీపీఐ 36వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో నక్క వీరభద్రరావు అధ్యక్షతన శనివారం రాఘవాచారి నాలుగవ వర్ధంతి కార్యక్రమం ఊర్వ సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామకృష్ణ మాట్లాడుతూ అజాతశత్రువు నిడంబరంగా జీవిస్తూ ఉన్నతంగా ఆలోచించిన సంపాదక శిఖరం రాఘవాచారి అని కొనియాడారు. ఆదర్శంగా జీవించి సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని చెప్పారు. నక్కా వీరభద్రరావు మాట్లాడుతూ 1939 సెప్టెంబర్ 10వ తేదీన వరంగల్ జిల్లా జనగామ తాలూకా శాఖాపురంలో శ్రీ వైష్ణవ సాంప్రదాయ కుటుంబంలో జన్మించి విద్యార్థి దశలోనే వామపక్ష భావజాలానికి ఆకర్షితులై మార్క్సిజాన్ని ఆపోసన పట్టి గొప్ప మానవతావాది అన్నారు. కమ్యూనిజాన్ని సామాజికపరంగా గుర్తించి విశాలాంధ్ర రాఘవాచారిగా ప్రసిద్ధులయ్యారు తెలిపారు. రాఘవాచారి చేతుల మీదుగా తనకు రాజ్యలక్ష్మితో ఆదర్శ వివాహం చేయించారని గుర్తు చేశారు. తన తల్లితండ్రులైన నక్క రాములు, కోటేశ్వరమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం చేసి ప్రారంభ ఉపన్యాసికులుగా వ్యవహరించారని చెప్పారు. అలానే బుక్ ఎగ్జిబిషన్లో వారు లేని సభ అసంతృప్తిగా ఉండేదన్నారు. సాహిత్య సభకు రాఘవాచారి ప్రసంగంతో పరిపూర్ణత వచ్చేదన్నారు. బహుభాషా కోవిదుడు బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ములి సాంబశివరావు, పంచదారల దుర్గంబ, కార్యవర్గ సభ్యులు సంగుల పేరయ్య, ఓర్సు భారతి, ఎల్ శివకుమార్ కొడాలి ఆనందరావు, దోనెపూడి సూరిబాబు, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంక గోవిందరాజులు, ఏపీ ప్రజానాట్య మండలి నగర అధ్యక్షులు ఎస్‌కే.నజీర్,మహిళా సమాఖ్య నాయకులు దుర్గాశ్రీ, రమణమ్మ, తమ్మిన దుర్గా, డివి రమణబాబు, టి రమణ మూర్తి, రామరాజు, రైల్వే ప్రసాద్, మందడి రామకృష్ణ, గుర్రం జమలయ్య, జి శ్రీనివాస్, సాయిబాబు, పార్టీ సీనియర్ నాయకులు పొట్రు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: రాష్ట్రంలో నెలకొన్న దుర్భర పరిస్థితుల నుంచి వ్యవసాయ కార్మికులను, రైతులను ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. విస్సన్నపేట మండలం నరసాపురం గ్రామ సచివాలయం వద్ద శనివారం సీపీఐ మండల కార్యదర్శి ఎం.త్యాగరాజు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న తరుణంలో వందల ఎకరాల్లో సాగు దెబ్బతిందన్నారు. ఇటు రైతులు, మరోవైపు రైతుల వద్ద ఉపాధి పొందే వ్యవసాయ కూలీల జీవనం కష్టంగా మారిందన్నారు. జిల్లాను కరవు మండలంగా ప్రకటించి, జాతీయ ఉపాధిహామీ పథకం పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక కుటుంబాలకు కనీస తక్షణ సాయంగా కనీసం రూ.10వేల ఆర్థిక సాయం అందజేసి, విద్యార్థులకు అయ్యే అన్ని ఫీజులను ప్రభుత్వమే చెల్లించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వారితోపాటు సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు షేక్ నాగుల్‌మీరా, నాయకులు పితాని నాగేశ్వరరావు, ఎన్.రాజేష్, మేడా వెంకటేశ్వరరావు, నక్కా చెన్నయ్య, శివనాగలక్ష్మి, రాములు తదితరులు పాల్గొన్నారు.

చంద్రగ్రహణంతో
దుర్గగుడి మూసివేత

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్): పాక్షిక చంద్రగ్రహణాన్ని పురస్కరించుకుని దుర్గగుడి పండితులు శనివారం సాయంత్రం 6:30గంటలు మూసివేశారు. ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలను వేసివేశారు. ఈనెల 29వతేదీ ఉదయం కవాట ఉద్ఘాటన అనంతరం స్నపనాభిషేకలు, అలంకరణ పూర్తయిన తరువాత ఆదివారం ఉదయం 9గంటలకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ఉదయం నిర్వహించే సుప్రభాత సేవ, వస్త్ర సేవ, ఖడ్గమాలార్చన నిలిపివేస్తున్నట్లు వైదిక కమిటీ ప్రకటించింది. 9గంటల తరువాత నిర్వహించే అన్ని అర్జిత సేవలు ఎప్పటిలాగానే జరుగుతాయని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే చందాపురం కాజ్ వే తనిఖీ

విశాలాంధ్ర-నందిగామ : పట్టణ శివారు చందర్లపాడు రోడ్‌లోని చందాపురంలో లెవెల్ కాజ్ వే (బ్రిడ్జి)ని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు శనివారం పరిశీలించారు. చందాపురం కాజ్ వే మరమ్మత్తు పనులకు రూ.18 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. బ్రిడ్జి కొంత భాగం దెబ్బతినడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున మరమ్మతులు చేయాల్సి ఉందని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లగానే నిధులు మంజూరు చేశారని చెప్పారు. త్వరితగతిన పనులు మొదలుపెట్టి పూర్తిచేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. సమీప గ్రామాల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పౌరుడు దేశం కోసం పునరంకితం కావాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : నా భూమి నా దేశం (మేరీ మట్టి మేర దేశ్) ద్వారా దేశం కోసం అసువులు బాసిన అమర వీరులు వీర జవానులు స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకొని వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరు దేశాభివృద్ధికి పునరంకితం కావాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డిల్లీరావు అన్నారు.మేరీ మట్టి మేర దేశ్ కార్యక్రమంలో భాగంగా న్యూ ఢిల్లీలో నిర్వహించనున్న కలశ యాత్రలో పాల్గొనేందుకు తరలి వెళ్తున్న వాలంటీర్ల ప్రత్యేక రైలును శనివారం జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు, రైల్వే డివిజనల్ మేనేజర్ నరేంద్ర. ఎ. పాటిల్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, శాసన సభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు తదితరులు శనివారం విజయవాడ రైల్వేస్టేషన్ లో జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశం కోసం పాణ త్యాగం చేసిన అమర వీరులను స్మరించు కోవడంతో పాటు స్వాతంత్ర్య సమర యోధులు వీరజవాన్లను సన్మానించుకోవాల్సిన అవసరం ప్రతి పౌరుని పై ఉందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం ఏర్పడి 75 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా ఏడాది పాటు నిర్వహిస్తున్న అజాది కా అమృత్ మహోత్సవ ముగింపు కార్యక్రమాలకు మేరీ మాట్టి మేర దేశ్ గా నామకరణం చేయడం జరిగిందన్నారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడం ఐక్యతను కాపాడుకోవడం దేశ రక్షణకు పాటుపడిన వారిని గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు. మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. భారత దేశ ఖ్యాతిని సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిభంబించేలా నాట్యాచార్యులు డాక్టర్ అజేయ్ కుమార్ బృందంచే నిర్వహించిన కూచిపూడి నృత్యాలు అనంతరం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్,సబ్ కలెక్టర్ అదితి సింగ్, సీనియర్ డిసియం వి.రాంబాబు, డిఈఎన్(ఈస్ట్) కె. శ్రీదర్, డీసీఎం యండి. అలీఖాన్, ఎఒఎమ్ పి. ఎన్. ప్రసాద్, పిఆర్ఒ నుస్రత్ ఎం.మందూప్కర్, నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ కె. శకుంతల, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మల్లికార్జున రావు, యువజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎస్ యు డి ఎస్. రామకృష్ణ,శాప్ సీఈవో యు. శ్రీనివాసరావు,వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

సేవే ధ్యేయంగా పనిచేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రభుత్వం ఉద్యోగాలు పొందిన యువత అధికారంతో పాటు బాధ్యత కూడా పెరుగుతుందని అంకితభావంతో, సేవే ధ్యేయంగా పనిచేయాలని డిఆర్ఎం నరేంద్ర ఎ. పాటిల్ సూచించారు. శనివారం రైల్వే అడిటోరియంలో జాతీయ రోజ్‌గార్ మేళాలో నిర్వహించారు. ఇందులో ఉద్యోగాలు పొందిన 209 యువతి,యువకులకు అపాయింట్‌మెంట్ లెటర్‌ను అందుకున్నారు.దీనికి ముందు ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న రంగాల్లో కేంద్ర ప్రభుత్వం ఉపాధి అవకాశాలను పెంచిందన్నారు.పునరుత్పాదక ఇంధనం, రక్షణ పరిశ్రమ, ఆటోమేషన్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో తమ ప్రభుత్వం ఉపాధి అవకాశాలను పెంచిందన్నారు.గతేడాది అక్టోబర్లో ప్రారంభించిన రోజ్ గార్ మేళా.. అరుదైన మైలురాయిని చేరుకుందన్నారు. అప్పటి నుంచి కొన్ని లక్షల మందికి అపాయింట్మెంట్ లెటర్లు అందించాం. కొత్త రిక్రూట్ అయిన కుటుంబాలుకు ఇది దీపావళికి ముందు దివాళి పండుగ లాంటిదన్నారు. కేవలం అపాయింట్మెంట్ లెటర్లను పంపిణీ చేయడమే కాకుండా వ్యవస్థను పారదర్శకంగా మార్చాం అన్నారు.అనంతరం డిఆర్ఎం మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాల కల్పన అనేది దేశ నిర్మాణ ప్రక్రియలో ఒక ముఖ్యమైన భాగమన్నారు. 209 మంది అభ్యర్థులు అపాయింట్‌మెంట్ లెటర్‌లను అందుకొవలసి ఉండగా 172 మంది స్వయంగా హాజరు అయ్యి నియామక పత్రాలు అందుకున్నారు.209 పోస్టులలో 161 మంది రైల్వే నుండి స్టేషన్ మాస్టర్, కమర్షియల్ క్లర్క్, టికెట్ చెకింగ్ స్టాఫ్, జూనియర్ ఇంజనీర్, అసిస్ట్. ఎస్ట్&టిలో పాయింట్స్‌మెన్, టెక్నీషియన్లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, యుబిఐ జోనల్ మేనేజర్ రవీంద్రబాబు,డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్స్ సయ్యద్ అన్సారీ,ఫ్యాకల్టీ ఇంఛార్జ్, రిక్రూట్‌మెంట్ ఎయిమ్స్(మంగళగిరి)డాక్టర్ రాజశేఖర్ మోహన్, సీనియర్ డిఎఫ్ఎం డాక్టర్, ఇ.వి. శివ రామ కృష్ణ,సీనియర్ డిపిఓ ఎం. బాల మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర అభివృద్ధిలో భాగంగా తూర్పు నియోజకవర్గంలోని 5వ డివిజన్‌లో సున్నపు బట్టీలు ఏరియాలోని 18వ సచివాలయం వెనుక రూ.48.లక్షల మునిసిపల్ జనరల్ నిధులతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్‌కు నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి, తూర్పు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి దేవినేని అవినాష్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో 5వ డివిజన్‌లో రూ.48 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కొండ ప్రాంతం, చుట్టుపక్కల ప్రజలు తమ అవసరాలకు వినియోగించుకోవడానికి కార్పొరేషన్ తరపున తక్కువ ఖర్చులో ఒక కళ్యాణ మండపం నిర్మిస్తే అక్కడున్న పేద ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా నిర్మించాలన్నారు. స్థానిక ప్రజల అవసరాలు తీర్చాలనే ఉద్దేశ్యంతో వైసీపీ తూర్పు ఇంచార్జ్ అవినాష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ డివిజన్ కార్పొరేటర్ అంబేద్కర్ దీన్ని కౌన్సిల్లో పెట్టి దీని నిర్మాణానికి కృషి చేశారన్నారు. అవినాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం నాయకత్వంలో పూర్తి స్థాయిలో అభివృద్ధి జరుగుతుందన్నారు. సామాన్య ప్రజానీకానికి అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటుతో వాళ్ళ జీవన విధానం మెరుగైన విధంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, స్థానిక కార్పొరేటర్ కలపాల అంబేద్కర్, స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏఆర్ గ్రౌండ్‌లో ఓపెన్ హౌస్

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగా ఏఆర్ గ్రౌండ్‌లో మూడు రోజుల పాటు ఓపెన్ హౌస్ నిర్వహించానున్నారు. శనివారం సీపీ కాంతి రాణా ఓపెన్ హౌస్‌ను ప్రారంభించారు. ఈనెల 28వతేదీ నుంచి 30వతేదీ వరకు మూడు రోజుల జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా విచ్చేసి కాంతి రాణా పావురాలను, బెలూన్లను ఎగరవేసి ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 21వతేదీన విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమర వీరులను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏడాది అమరువీరుల వారోత్సవాలు జరుపుతున్నామన్నారు. రాష్ట్ర పోలీస్‌శాఖ, సిటీ పోలీస్‌శాఖ తరుపున ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సిటీ ఆర్మ్ రిజర్వ్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన ఓపెన్ హౌస్లో బి.డి. (బాంబ్ నిర్వీర్యం) బృందాలు, డాగ్ స్క్వాడ్, డ్రోన్లు, బాడీ వాన్ కెమెరాలు, వివిధ రకాల ఆయుధాల పనితీరు, ఎన్.డి.ఆర్.ఎఫ్.,, ఏ.పి.ఎస్. డి.ఆర్.ఎఫ్., సిటీ సెక్యూరిటీ వింగ్, కమ్యునికేషన్, సైబర్ క్రైమ్, క్రైమ్ స్పాట్, ఆక్టోపస్, ట్రాఫిక్ గురించి, వాటర్ కెనాన్, వజ్ర, ఫలకాన్ తదితర వాహనాల పాత్ర. పని తీరు గురించి పాఠశాల, కళాశాలల విద్యార్థులకు సిబ్బందితో సమగ్రంగా వివరించి, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాగ్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి విద్యార్థులను అలరించింది. ఈ కార్యక్రమంలో ఈస్ట్ డీసీపీ విశాల్‌గున్ని, సీఎస్ డబ్ల్యూ డీసీపీలు ఏబీటీఎస్ ఉదయరాణి, బీ.రామకృష్ణ, అడ్మిన్ డీసీపీ మోకా సత్తిబాబు, క్రైమ్ ఏడీసీపీ పి.వెంకట రత్నం, టాస్క్‌ఫోర్స్ ఏడీసీపీ రమణమూర్తి, ఏఆర్.ఏడీసీపీ శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

వైద్యం, విద్య కోసం ఆర్థికసాయం చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : శారీరక ఎదుగుదల నిలిచిపోయిన తనకు విద్య,వైద్యం కొరకు దాతలు, మానవతావాదులు స్పందించాలని మొహమ్మద్ సుహేల్ విజ్ఞప్తి చేశారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నెల్లూరుకు చెందిన తాను ప్రస్తుతం 17 సంవత్సరాల వయస్సు అయితే శారీరక ఎదుగుదల లేకపోవటంతో విద్య,వైద్యం కోసం దాతలను సహాయం చేయాలని కోరుతున్నా అన్నారు.తనకు మూడు సంవత్సరాలు వయసులో ఉన్నప్పుడు ఈ వ్యాధి వచ్చిందని దీనికి సంబంధించి బెంగళూరు,తిరపతి,చెన్నై పలు నగరాల్లో వైద్యం వెళ్ళి ఇప్పటివరకు దాదాపు రూ.10 లక్షలు ఖర్చు చేశామన్నారు. మరింత వైద్యం చేయించుకొవాలి అంటే తమకు ఆర్థిక పరిస్థితి లేదన్నారు. తనకు శరీరంలో కాల్షియం లెవెల్స్ జీరో పర్సెంట్ ఉన్నందున ఈ వ్యాధి వచ్చిందని దీనికి ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ మందు అనేది లేదన్నారు.లక్ష మందిలో ఒకరికి మాత్రమే ఈ వ్యాధి వస్తుందన్నారు. ఈ వ్యాధి తీవ్రతరం కాకుండా కేవలం వైద్యం కోసం మాత్రమే ప్రతీ నెల దాదాపు రూ 30 వేలు ఖర్చు చేయవలి ఉంటుందన్నారు. అంతే కాకుండా తాను ప్రస్తుతం 7వ తరగతి అన్‌లైన్ ద్వారా చదువుకుంటున్నా అలాగే గ్రాఫిక్ డిజైనింగ్ కూడా నేర్చుకుంటున్నా దానికి మరికొంత డబ్బులు అవరం ఉందన్నారు. తనయందు దయతో దాతలు,మనవతావాదులు స్పందించి తనకు సహాయం చేయాలని వేడుకొంటున్నా అన్నారు. సహాయం చేయాలనుకునే వారు షేక్ హఫీజా ఎకౌంట్ నెం.20282081988 ఐఎఫ్ఎస్,కోడ్ ఎఫ్ఎన్000001కు ఆర్థిక సహాయం చేయాలని కోరారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా సైకిల్ ర్యాలీ

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రెడ్డిగూడెం మండలంలోని టీడీపీ ఆధ్వర్యంలో మిట్టగూడెం సెంటర్ వద్ద నుంచి అన్నేరావుపేట గ్రామంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయం వరకు శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రారంభించి మిట్టగూడెం సెంటర్ నుంచి అన్నేరావుపేట వరకు ఉమా సైకిల్ తొక్కుతూ నిరసన తెలియజేశారు. బాబుకోసం మేము సైతం అంటూ నినాదాలు చేశారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా త్వరగా బయటకు రావాలని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేవారు. ఈసందర్భంగా ఉమా మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఆరోగ్యానికి ఇబ్బంది ఉంది, రక్షణ లేదని ఆయన లేఖ రాశారని, చంద్రబాబునాయుడుకి ఏదైన జరిగితే ప్రభుత్వానిదే బాధ్యతఅన్నారు. డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, హోంమంత్రి బాధ్యత తీసుకోవాలని, తప్పు చేస్తున్నారని ఏదైన జరిగితే మీదే బాధ్యత అన్నారు. ఈ ప్రభుత్వాన్ని ఎప్పుడు సాగనంపుదామా అని ప్రజలు చూస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, జిల్లా తెలుగు రైతు నాయకులు మాజీ సర్పంచ్ జానలపాటి వేణుగోపాలరెడ్డి, చేబ్రోలు రాజు, రెడ్డిగూడెం ఉప సర్పంచ్ కొండపల్లి బాబు, రాయుడు వెంకటేశ్వరరావు, బాణావాత్ రమేష్, చాట్ల చందా తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : గన్నవరం ఎయిర్ పోర్ట్ కారిడార్ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి వెంట చేపడుతున్న గన్నవరం ఎయిర్ పోర్ట్ కారిడార్ నిర్మాణ పనులను కమిషనర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుట్ పాత్ నిర్మాణ పనులు నాణ్యతగా ఉండాలని, రహదారి వెంట గ్రీనరీ సుందరీకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో ఏవిధమైన రాజీ పడరాదని తానే స్వయంగా ఎప్పటికప్పుడు నాణ్యత ప్రమాణాల పరిశీలిస్తానన్నారు. సిల్ట్ ఎప్పటికప్పుడు శుభ్రం చేసేందుకు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని, పారిశుద్ధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం 3వ డివిజన్‌లోని గుణదల్లో పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా డివిజనుల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమిషనర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ వాహనాలతో డబ్బు, సమయం ఆదా

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విద్యుత్ వాహనాల వినియోగంతో ఆరోగ్య కరమైన వాతావరణంతో పాటు డబ్బు, సమయం ఆదా అవుతాయని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ప్రజలకు విద్యుత్ వాహనాల పట్ల అవగాహన కల్పించేందుకు కలెక్టర్ శనివారం అవేరా సంస్థకు చెందిన విద్యుత్ వాహనాన్ని కొనుగోలు చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, సుస్థిర భవిష్యత్తుకు విద్యుత్ వాహనాల వినియోగం అవసరమన్నారు. నిత్యం రద్దీగా ఉండే నగరంలో కార్లులో ప్రయాణించటం సయం వృదా కావటమే కాక ప్రజలు వాతావరణ కాలుష్యానికి గురవుతారన్నారు. విద్యుత్ వాహనాల రాకపోకల వల్ల వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చన్నారు. తాను ప్రయాణించే సమయంలో ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని కనీసం సాయంత్రం సమయంలోనైనా సొంత పనుల నిమిత్తం వాతావరణ కాలుష్య రహిత ద్విచక్రవాణాన్ని వినియోగించాలనే ఆలోచనతో అవేరా సంస్థ ద్వారా రూ.1.41లక్షలతో విన్‌సెరో ద్విచక్రవాహనాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. తాను ఆచరించి ఇతరులకు చెప్పి అవగాహన కల్పించటం వల్ల ప్రయోజనం ఉంటుందని భావిస్తున్నట్లు తెలిపారు. డీజిల్, పెట్రోల్ వాహనాల వల్ల వాతావరణ కాలుష్యంతో మానవాళి మనుగడ ప్రశ్నార్థకంగా మారటంతో పాటు ఇందన ధరలు రోజు రోజుకూ పెరుగుతున్న నేటి తరుణంలో విద్యుత్ వామనాలను వినియోగించటం ఉత్తమమని పేర్కొన్నారు. తక్షకు సమయంలో చార్జింగ్ అయ్యే టెక్నాలజీ, అందుబాటులో చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు అవుతున్న నేడు ప్రతి ఒక్కరూ విద్యుత్ వాహనాన్ని వినియోగించి వాతారణాన్ని పరిరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అవేరా సంస్థ అడిషనల్ ఫ్యాక్టరీ మేనేజర్ ఏ.సత్య, ఏపీ మార్కెటింగ్ ఇన్‌చార్జి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కంటైనర్‌లో తరలిస్తున్న గంజాయి పట్టివేత

విశాలాంధ్ర-కంచికచర్ల: ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలంలోని కీసర గ్రామ టోల్ ప్లాజా వద్ద కంటైనర్ లారీ ను శనివారం తనిఖీ చేయగా, ఎస్సై సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో భారీ మొత్తంలో 250 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు కంచికచర్ల పోలీసులు తెలిపారు. వైజాగ్ నుండి కంటైనర్ వాహనంలో హర్యానా రాష్ట్రానికి తీసుకు వెళుతున్నట్లుగా పోలీసులు గుర్తించారు. కంటైనర్ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

విత్తనోత్పత్తిలో రైతులకు శిక్షణ

విశాలాంధ్ర-గంపలగూడెం : మండలంలోని గోసవీడు గ్రామంలో శనివారం విత్తన ఉత్పత్తి పై రైతు సోదరులకు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిని బి. సత్యవతి, స్థానిక వ్యవసాయ అధికారి బి .సాయి శ్రీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో విత్తనము దాని ఆవశ్యకత, న్యూక్లియస్ ,బ్రీడర్ ,ఫౌండేషన్ సర్టిఫైడ్, విత్తనాలు నాణ్యత ,విత్తనానికి ప్రామాణికాలు అయినా జన్యు స్వచ్ఛత ,భౌతిక స్వచ్ఛత, మొలక శాతం, తేమశాతం గురించి నాణ్యమైన విత్తన తయారీలో పాటించవలసిన, మేలైన యాజమాన్య పద్ధతు లు ,కేలీల ఏరివేత, ఎరువుల యాజమాన్య, సేంద్రియ ఎరువులు వాడకం వలన కలిగే లాభాలు, ప్రస్తుత బెట్ట పరిస్థితులు తట్టుకోవడానికి యూరియా ద్రావణము పిచికారి గురించి సత్యవతి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కే .ప్రశాంత్, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సామాజిక సాధికారిక యాత్ర కాదు బోగస్ యాత్ర



విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : వైసీపీ ఎస్సీ,ఎస్టీ ,బీసీ,మైనార్టీలను మోసం చేయటానికి ఎన్నికలకు ముందు సామాజిక సాధికారిక న్యాయ యాత్ర అంటూ ఒక బోగస్ యాత్ర చేపట్టిందని దీనిని అడ్డుకొవటానికి భవిష్యత్తు కార్యచరణ చేపట్టడానికి నవంబర్ 11న రాష్ట్రంలోని అన్ని దళిత,గిరిజన ,ప్రజా సంఘాలతో విజయవాడలో విస్తృత స్థాయి సమావేశం విజయవాడలో నిర్వహిస్తున్నామని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ఫ్రాన్సిస్ రాజు తెలిపారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో సామాజిక సాధికారిక బస్సు యాత్రకు నిరసనగా దళిత,ప్రజా సంఘాల నాయకులు సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చాక 981 పదవుల్లో 742 పదవులు ఒకే కులానికి చేరాయించినందుకా సామాజిక న్యాయం అని ప్రశ్నించారు. సామాజిక న్యాయ పోరాట సమితి అధ్యక్షులు పేరూరి మురళి కుమార్,సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్రబాబు,ఎపి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు, రెల్లి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్. నాగేంద్రరావు, దళిత మహాసభ నాయకులు పోలిమెట్ల దేవకాంతా రావు, పరిరక్షణ సమితి అధ్యక్షులు మద్రి సుహన్ లాల్,తదితరులు పాల్గొన్నారు.

'పేట'లో ఘనంగా వాల్మీకి జయంతి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణ వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక మిట్టగూడెం లో వున్న వాల్మీకి కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమం లో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వాల్మీకి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని సూచించారు.సంఘం అధ్యక్షులు భోగ్యం నాగులు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో సంఘం వైస్ ప్రెసిడెంట్ చిప్పగిరి సైదులు, ఎన్ టీ ఆర్ జిల్లా వాల్మీకి సేవాదళ్ యూత్ అధ్యక్షులు అంబికా రోహిత్ సంఘం సభ్యులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

నగరంలో భగవంత్ కేసరి చిత్రం బృందం సందడి

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: నందమూరి బాలకృష్ణ, హీరోయిన్స్ శ్రీ లీల, కాజల్ జంటగా నటించిన భగవంత్ కేసరి చిత్రం విజయోత్సవ యాత్రలో భాగంగా నగరంలోని ప్రముఖ హోటల్లో ఆ చిత్ర బృందం సందడి చేసింది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీ లీల మాట్లాడుతూ చిత్రానికి ఇంతటి ఘనవిజయం అందించిన తెలుగు ప్రేక్షకులకు తన కృతజ్ఞతలు తెలిపారు. కెరియర్ తొలి రోజుల్లోనే బాలకృష్ణ లాంటి పెద్ద నటుడుతో నటించడం తన అదృష్టంగా భావిస్తున్నాను అని చెప్పారు. తక్కువ సమయంలో మా చిచ్చా హీరో బాలకృష్ణతో నటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కథ విన్నప్పుడు చాలా ఎక్సైటింగ్ ఫీలయ్యానని అన్నారు. ఇందులో తన క్యారెక్టర్ చాలా విభిన్నమైనదని ఈ చిత్రంలో తొలిసారిగా ఫైట్స్ చేయడం చాలా థ్రిల్లింగ్ అనిపించిందన్నారు. ఇలాంటి అవకాశం ఇచ్చినందుకు దర్శకుడు అనిల్ కి తన కృతజ్ఞతలు తెలిపారు. తదనంతరం దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ.....ఈ కథ రాసేటప్పుడే బాలకృష్ణ హీరో అనుకొని రాశానని చెప్పారు. పెళ్లి సందడి చిత్రంలో శ్రీ లీల యాక్టింగ్ చాలా బాగా అనిపించిందన్నారు. అప్పుడే ఈ చిత్రానికి తనే కరెక్ట్ నటి అని ఫిక్స్ అయ్యాను అని చెప్పారు. ఇప్పటివరకు ఏడు చిత్రాలు తీశాను అన్ని ఘన విజయం సాధించాయనీ, ప్రేక్షకులకు ఎప్పుడు రుణపడి ఉంటానని అన్నారు.చిత్రాలు సక్సెస్ వచ్చినప్పుడే మరింత జాగ్రత్త భయం పెరుగుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నటుడు మురళి, నిర్మాతలు సాహూ గారపాటి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో డాగీ విల్లీ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : డాగీ విల్లీ అనేది హైదరాబాద్లో ప్రముఖ పెట్ బోర్డింగ్ ఫెసిలిటీ. దీని శాఖను విజయవాడలో మొట్టమొదటిసారిగా పటమట కాలనీలో మాజీ మంత్రివర్యులు, పశ్చిమ శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాస్ విజనగర్ మరియు పెనమలూరు శాసనసభ్యులు కొలుసు పార్థశారధి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాగీవిల్లీ వ్యవస్థాపకలు మరియు సిఇఒ అమృతవర్షిణి మాట్లాడుతూ ఈ రోజుల్లో పెంపుడు కుక్కలను ప్రతివారు తమ కుటుంబసభ్యులులాగా బావిస్తున్నారని, బయటకు వెళ్ళేటప్పుడు వాటిని తీసుకువెళ్ళలేని పరిస్థితుల్లో డాగీవిల్లీలో వాటిని వుంచవచ్చని, ప్రధానంగా తమ వద్ద కేగ్ ఫ్రీ బోర్డింగ్ సదుపాయం కలదని తెలిపారు. సాధారణంగా చాలాచోట్ల కుక్కలని బోర్డింగ్ కి ఇవ్వగానే వాటిని కేగ్లలో బందిస్తారు. వాటి కాలకృత్యాల కోసం ఒకటికి రెండుసార్లు బయటకు తీసుకువెళ్తారు. అదే తమ డాగీవిల్లీలో కేగ్ అనే పదమే వినబడదని ప్రతి కుక్కని ఇంట్లో ఉంచినట్లే స్వేచ్ఛగా తిరగనిస్తామని, వాటి వాటి సైజుల ప్రకారంగా వేరు వేరు గదులలో వుంచుతామని తెలిపారు. అంతేకాదు ఎప్పటికప్పుడు పెట్ పేరెంట్స్కి తమ తమ పెట్స్ యొక్క వీడియోలు, ఫొటోలు వాట్సాప్ ద్వారా పంపిస్తామని తెలిపారు. దీనితోపాటు డే కేర్ సెంటర్, అత్యాధునిక సౌకర్యాలతో కూడిన స్పా కూడా కలదని తెలిపారు. నెలసరి, సంవత్సర ప్యాకేజీలు కలవు. మీరు హాలిడేస్ కు బయటకి వెళ్ళినప్పుడు మీ డాగ్కి కూడా డాగీవిల్లీ వెకేషన్ లాంటిది. వేరే డాగ్స్ ఆడుకుంటూ చక్కగా ఎంజాయ్ చేస్తుంది. విజయవాడకి ఈ సదుపాయం తీసుకువస్తున్నందుకు తమకు చాలా ఆనందగా ఉందని అమృతవర్షిణి తెలిపారు.

నవంబర్ 1 నుండి ఈషా ఫౌండేషన్ ఇన్నర్ ఇంజనీరింగ్ యోగా తరగతులు

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : నవంబరు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ఆంగ్లబోధనలో ఇన్నర్ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్ విజయవాడ ఎమ్.జి.రోడ్, పివిఆర్ మాల్ ఎదురుగా, తనిష్క్ జ్యూయలరీ బిల్డింగ్ 2వ అంతస్తులోగల ఈషా యోగా సెంటర్ నందు నిర్వహించనున్నట్లు నిర్వాహకులకు ప్రకటనలో తెలిపారు. దీనిలో సులభమైన యోగ మరియు శాంభవి మహాముద్ర క్రియ అనే శక్తివంతమైన 21 నిమిషాల యోగ సాధన యొక్క ప్రసరణ ఉంటుందన్నారు. నవంబర్ 1వ తేదీన ఉ? 6.00గం?ల నుండి 7.00 గం౹౹ల వరకు, సా? 6.00గం౹౹ల నుండి 7.00 గం?ల ఉచిత పరిచయ కార్యక్రమము వుంటుందన్నారు. అనంతరం ఉ? 7.30 నుండి 9.00 గం౹౹ల వరకు తిరిగి సా? 7.30 నుండి 9.00 గం౹౹ల వరకు తరగతులు ఉంటాయన్నారు. నవంబర్ 2వ తేదీ నుండి రెండు బ్యాచ్ లో అనగా ఉ? 6.00 నుండి 9.00 గం౹౹ల వరకు సా? 6.00 నుండి 9.00 గం౹౹ల వరకు తరగతులు నిర్వహించబడతాయన్నారు. పాల్గొనేవారు ఏదైనా బ్యాచ్లో చేరవచ్చన్నారు. నవంబర్ 5వ తేదీ ఆదివారం ఉ? 7.00 నుండి సా? 5.00 గం౹౹ల వరకు రోజంతా సెషన్ నిర్వహించబడుతుందన్నారు.

ఘనంగా మాస కళ్యాణం

విశాలాంధ్ర-గంపలగూడెం: ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచిన ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవాలయంలో శనివారం నాడు స్వామివారి మాస కల్యాణం ఘనంగా జరిగినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ డి శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు. ఈ మాస కల్యాణంలో నలుగురు ఉభయ దాతలు పీటల మీద కూర్చుని స్వామివారి కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చక బృందం, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం మండలం పెనుగొలను గ్రామం లో శనివారం నాడు షిరిడి సాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలోశ్రీ వాల్మీకి మహర్షి జ యంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వాల్మీకి ఫోటోను పల్లకిలో ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. సాయిబాబా సేవా కమిటీ సభ్యులు 99 నెంబర్ అంగన్వాడి కేంద్రం చిన్నారులకు గొడుగులు పంపిణీ చేశారు.పలువురు వాల్మీకి సంఘం నాయకులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎంఈఓ.వి.శేషి రెడ్డి, వాల్మీకి సంఘ నాయకులు పి.బ్రహ్మం, ఎం. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాసవీ సేవ ట్రస్టుకు ఎమ్మెల్యే వంశీ రూ.5 లక్షలు విరాళం

విశాలాంధ్ర-హనుమాన్ జంక్షన్ : స్థానిక వాసవి సేవా ట్రస్ట్కు గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ విరాళంగా ప్రకటించిన ఐదు లక్షల రూపాయలను శనివారం హనుమాన్ జంక్షన్ లోని వాసవి కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే సహచరులు ఓలుపల్లి రంగా చేతుల మీదుగా ట్రస్టు ముఖ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఆర్యవైశ్య మహాసభ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పైడి సుధాకర్ పర్యవేక్షణలో వాసవి సేవా ట్రస్ట్ ప్రెసిడెంట్ వెత్సా వెంకటేశ్వరరావు,సెక్రెటరీ నారికమల్లి ప్రసాద్, ట్రెజరర్ గార్లపాటి రామకృష్ణ, కళ్యాణ మండపం ప్రెసిడెంట్ చామర్తి రాంబాబు , కొనకళ్ళ వెంకటేశ్వరరావు , తవ్వా పూర్ణ, తవ్వా రాంబాబు , మండల అర్య వైశ్య సంగం ప్రెసిడెంట్ కంభంపాటి శ్రీనివాసరావు,మిట్టపల్లి లలిత, ఎం భార్గవి, కొనకళ్ళ రాజశేఖర్ , ఐత శ్రీనివాసరావు , అచ్చం రాజా తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల శ్రేయస్సు కృష్ణా మిల్క్ యూనియన్ ధ్యేయం: ఆంజనేయులు

విశాలాంధ్ర-హనుమాన్ జంక్షన్ : పాడి రైతుల శ్రేయస్సు కృష్ణా మిల్క్ యూనియన్ ధేయమని సంస్థ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. పాడి రైతు సంక్షేమం మన మతం - అలుపెరగని సేవ మన అభిమతం" అనే కార్యక్రమంలో భాగంగా శనివారం హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని మల్లవల్లి ఎంపీపీ ని సందర్శించి సంఘ అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు పాడి రైతులతో కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు సమావేశమయ్యారు. యూనియన్ రైతుల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కిలారు కిరణ్ , సంఘ అధ్యక్షులు చింతా చెంచయ్య ,సంఘ పాలక వర్గ సభ్యులు, సూపర్ వైజర్, పాడి రైతులు పాల్గొన్నారు.

2024 'నందిగామ'లో గెలుపు రేసులో ఎవరు?

విశాలాంధ్ర-కంచికచర్ల: గత 68 సంవత్సరాలుగా నందిగామ నియోజకవర్గంలో పోటీ చేసిన పార్టీలు గెలుపొందిన వారి వివరాలు. 1955 నుండి 2019 వరకు పోటీ చేసిన అభ్యర్థుల వివరాలు మరియు గెలుపొందిన వారి మెజార్టీ వివరాలు. 2024 ఎన్నికల్లో గెలుపు ఎవరిదో వేచి చూడాలి. 1955లో సిపిఐ తరపున పిల్లలమర్రి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ తరపున కొత్తూరు వెంకటేశ్వర్లు పోటీ చేయగా సిపిఐ 218 ఓట్లతో గెలుపొందింది 1962లో సిపిఐ తరపున పిల్లలమర్రి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ తరపున బండి తిరుపతయ్య పోటీ చేయగా సిపిఐ 1723 ఓట్లతో గెలుపొందింది 1967లో కాంగ్రెస్ పార్టీ తరపున పర్వుమిల్లి సూర్యనారాయణ సిపిఐ తరపున పాటిబండ్ల కోదండ రామయ్య పోటీ చేయగా కాంగ్రెస్ పార్టీ 7731 ఓట్లతో గెలుపొందింది 1972లో కాంగ్రెస్ తరపున వసంత నాగేశ్వరరావు స్వతంత్ర అభ్యర్థిగా వాసిరెడ్డి సత్యనారాయణ ప్రసాద్ పోటీ చేయగా కాంగ్రెస్ అభ్యర్థి 161 ఓట్లతో గెలుపొందారు 1978లో జనతా పార్టీ తరపున మొక్కపాటి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ ఐ తరపున గుదే మధుసూదన్ రావు పోటీ చేయగా జనతా పార్టీ అభ్యర్థి 7278 ఓట్లతో గెలుపొందారు 1983లో టిడిపి తరపున వసంత నాగేశ్వరావు కాంగ్రెస్ తరపున మొక్కపాటి వెంకటేశ్వరరావు పోటీ చేయగా టిడిపి 10498 ఓట్లతో గెలుపొందింది 1985లో టిడిపి తరపున వసంత నాగేశ్వరరావు కాంగ్రెస్ తరపున బొబ్బిళ్ళ పార్టీ శ్రీ గోపాలకృష్ణ సాయి పోటీ చేయగా టిడిపి 1938 ఓట్లతో గెలుపొందింది 1989లో కాంగ్రెస్ తరపున ముక్కపాటి వెంకటేశ్వరరావు టిడిపి తరపున మల్లెల పుల్లయ్య బాబు పోటీ చేయగా కాంగ్రెస్ పార్టీ 2004 ఓట్లతో గెలుపొందింది 1994 లో టిడిపి తరపున దేవినేని వెంకటరమణ కాంగ్రెస్ తరపున బొబ్బిళ్ళ పాటి శ్రీ గోపాల కృష్ణ సాయి పోటీచేయగా టిడిపి 10251 ఓట్లతో గెలుపొందింది 1999లో టిడిపి తరపున దేవినేని ఉమామహేశ్వరరావు కాంగ్రెస్ తరపున వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పోటీ చేయగా టిడిపి 23,5 11 ఓట్లతో గెలుపొందింది 2004లో టిడిపి తరపున దేవినేని ఉమామహేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ తరపున వసంత నాగేశ్వరరావు పోటీ చేయగా టిడిపి 4285 కోట్ల తో గెలుపొందింది 2009లో టిడిపి తరపున తంగిరాల ప్రభాకర్ రావు కాంగ్రెస్ పార్టీ తరపున వేల్పుల పరమేశ్వర రావు పోటీ చేయగా టిడిపి 5215 కోట్లతో గెలుపొందింది 2014లో తంగిరాల ప్రభాకర్ రావు టిడిపి తరపున మొండితోక జగన్మోహన్ రావు వైసీపీ తరపున పోటీ చేయగా టిడిపి 60 74 ఓట్లతో గెలుపొందింది ప్రభాకర్ రావు మృతి చెందడంతో 2014లో జరిగిన ఉప ఎన్నికల్లో టిడిపి తరఫున తంగిరాల సౌమ్య కాంగ్రెస్ తరపున బోడపాటి బాబురావు పోటీ చేయగా టిడిపి 74,827 ఓట్లతో గెలుపొందింది 2019లో వైసీపీ తరఫున మొండితోక జగన్ మోహన్ రావు టిడిపి తరఫున తంగిరాల సౌమ్య పోటీ చేయగా వైసీపీ అభ్యర్థి పదివేల 629 ఓట్లతో గెలుపొందారు. 1952లో కంచికచర్ల నియోజకవర్గం నుండి సిపిఐ తరపున వాసిరెడ్డి రామారావు కాంగ్రెస్ తరపున మాగంటి రామయ్య పోటీ చేయగా సిపిఐ అభ్యర్థి 9530 ఓట్లతో గెలుపొందారు 1955లో కాంగ్రెస్ తరపున మాగంటి రామయ్య సిపిఐ తరపున వాసిరెడ్డి రామారావు పోటీ చేయగా కాంగ్రెస్ అభ్యర్థి 1690 ఓట్లతో గెలుపొందారు. నందిగామ నియోజకవర్గం లో 1955 నుండి జరిగిన ఎన్నికలలో రెండుసార్లు సిపిఐ, ఒకసారి జనతా పార్టీ, ఒకసారి కాంగ్రెస్ పార్టీ, ఒకసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన మిగతా అన్ని ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి చెందిన అభ్యర్థులు గెలుపొందారు.2024 లో ఈ నియోజకవర్గంలో గెలుపు ఎవరిది?

పంటలకు నీళ్లివ్వండి మహాప్రభో...

విశాలాంధ్ర-నందిగామ: మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామం నందు జనసేన నేతలు మరియు తెదేపా నేతల బృందంతో కలిసి ఎండిపోయిన మిర్చి, మొక్కజొన్న పంట పొలాలను శనివారం మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే గ్రామాల్లోకి రండి పొలంలోకి అడుగుపెట్టండి. ఎండిపోతున్నాయి పంట పొలాలు రైతులు కంట కన్నీరు చూడండి దేశానికి రైతు వెన్నుముక అంటారు అటువంటి రైతన్న నడ్డి విరిచింది ఈ వైసిపి రాష్ట్ర ప్రభుత్వం గ్రామంలో వైసీపీ వార్డు మెంబర్ గా పోటీ చేసిన మార్కపుడి స్వామి గారే చెప్తున్నారు మీ పనితనం గురించి కంచల వేదాద్రి ఎత్తిపోతల పథకాలకు ఏడు కోట్ల రూపాయలు నిధులు కేటాయించామని పత్రికా ప్రకటనలు, హంగు ఆర్భాటాలు చేశారు.ఎక్కడైనా రూపాయి ఖర్చుపెట్టిన దాఖలాలు ఉన్నాయా ఇదే రైతుల కోసం మేము కాలువలపై పోరాటాలు చేస్తే మమ్మల్ని చూసి నీళ్లు కనిపించడం లేదా కళ్ళు లేవా అంటూ హేళన చేశారు.స్థానిక ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ ఎక్కడున్నారు రండి వచ్చే రైతుకి నీళ్లను చూపించండి. ఎకరా మిర్చికి రైతుకు లక్ష నుంచి లక్షన్నర పెట్టుబడికి ఖర్చవుతుంది. మొక్కజొన్నకు 50 వేల రూపాయలు ఖర్చు అవుతుంది.నీళ్లు లేక పంటలు పూర్తిగా ఎండిపోయాయి. స్వామి స్థానికులు చెబుతున్నారు గ్రామంలో తాగడానికి నీళ్లు లేక 5 రోజులైందని స్థానిక ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ ఏం చేస్తున్నారు? రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షాన మొండి వైఖరి విడనాడి పంట పొలాలకు నిరంధించాలని డిమాండ్ చేస్తున్నాం.లేనిపక్షంలో రైతుల పక్షాన ఉద్యమం తీవ్ర రూపం దాల్చుతుందని హెచ్చరిస్తున్నాం.

మన్నికతో ఒప్పో ఎ79 5జి

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): ఒప్పో ఇండియా తన సరికొత్త ఎ79 5జిని విడుదల చేసింది. ప్రీమియం 5జి పరికరాన్ని కోరుకునే వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని దీన్ని తయారుచేయగా, సొగసైన డిజైన్, మృదువైన పనితీరు, మిశ్రమ వినియోగంలో ఒక రోజు పాటు ఉండే ఫాస్ట్ ఛార్జింగ్ బ్యాటరీ మధ్య సంపూర్ణ సమతుల్యతను కలిగి ఉంటుంది. పరికరం ధర రూ.19,999 కాగా, ఈ నెల 28 నుంచి ఒప్పో స్టోర్, అమెజాన్, ఫ్లిప్కార్ట్, ఇతర రిటైల్ అవుట్లెట్లలో అందుబాటులో ఉంటుంది.

కృష్ణావర్సిటీ తైక్వాండో పోటీల్లో కేబీఎన్ ప్రతిభ

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల పురుషుల తైక్వాండో పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభాపాటవాలతో పలు బహుమతులను సాధించారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు తెలిపారు. ఇటీవల ఆంధ్ర లయోలా కళాశాల ప్రాంగణంలో జరిగిన పోటీల్లో తమ విద్యార్థి మధు స్వర్ణం, కల్యాణ్కిరణ్ రజిత పతకాలను సాధించారని పేర్కొన్నారు. అదేవిధంగా మధు త్వరలో రాజస్థాన్లో జరిగే అఖిల భారత స్థాయి తైక్వాండో పోటీల్లో విశ్వవిద్యాలయం పక్షాన హాజరయ్యేందుకు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. ప్రతిభ చూపి విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన ఫిజికల్ డైరెక్టర్ డీ హేమచంద్రరావులను కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ : విద్యార్థులు చదువుకునే వయస్సు నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ప్రముఖ సైకాలజీ కౌన్సిలర్ యూసీ జేతోవతి అన్నారు. ఎస్ఆర్ఆర్ కళాశాలలో కాలేజీ ఎన్ఎస్ఎస్, ఎన్టీఆర్ జిల్లా యువజన సర్వీసుల శాఖ సంయుక్తంగా వ్యక్తి త్వ వికాసం, కెరియర్ గైడెన్స్ పైఅవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిత్వం అనేది ఒక వ్యక్తి వాస్తవ పరిస్థితులు పట్ల పద్రర్శించే పవ్రర్తన ద్వారా వర్గీకరించబడుతుందని చెప్పారు. చొరవ విజయానికి దారితీస్తుందన్నారు. రాబోయే పరిస్థితులను అంచనా వేసి ఎవరు చెప్పకుండానే ఏదైనా ప్రారంభించగల సామర్థ్యాన్ని ప్రోయాక్టివ్ అంటారని పేర్కొన్నారు. అలాంటి వారిని గౌరవిస్తారని వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేభాగ్యలక్ష్మి మాట్లాడుతూ పతి్ర ఒక్కరికి వ్యక్తి్ వ వికాసం, కెరీర్ గైడెన్స్ అవగాహన చాలా అవసరం అన్నారు. దీనిని పతి్ర ఒక్కరూ ఉపయోగించుకోవాలని పతి్ర ఒక్కరూ మంచి పౌరులుగా నాయకులుగా తయారవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లేటిరమేష్, కెరీర్ గైడెన్స్ ఇంచార్జ్ డాక్టర్ అజయ్ బాబు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నా రు.

రైతులను ఆదుకోవాలని వినతి

విశాలాంధ్ర-విజయవాడ : కరువులో ఇబ్బందులు పడుతున్న రైతుల్ని, రైతు కూలీలను, వ్యవసాయ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మైలవరం మండలంలోని పోరాటనగర్ కీర్తిరాయుని గూడెంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేసి అనంతరం స్థానిక సచివాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మోర్త గురవయ్య, కె.సీతయ్య, మోర్త రాణి, సిరిపురపు ఆనందబాబు, సర్పంచ్ మూడుముంతల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

అమెరికా ప్రయోజనాకే ఇజ్రాయిల్ ఏర్పాటు

విశాలాంధ్ర-విజయవాడ : చమురు నిక్షేపాలు అపారంగా ఉన్న మధ్య ఆసియా ప్రాంతంపై పట్టు సాధించేందుకు రెండో ప్రపంచ యుద్ధానంతరం అమెరికా ప్రయోజనాల కోసం ఇజ్రాయెల్ ఏర్పాటు చేయబడిందని ఏపీటీఎఫ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.పాండురంగ వరప్రసాద్ అన్నారు. పీడీఎస్ఓ ఆధ్వర్యంలో శిఖామణి సెంటర్లోని చంద్ర రాజేశ్వరరావు గ్రంథాలయంలో పలస్తీనా సంఘీభావ సభ జరిగింది. పీడీఎస్ఓ రాష్ట్ర కోశాధికారి ఎల్ భాను అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రధాన వక్తగా పాల్గొన్న వరప్రసాద్ మాట్లాడుతూ అయిదున్నర దశాబ్దాలుగా పాలస్తీనా ఇజ్రాయెల్ సమస్య రావణకాష్టంలా రగిలిపోవడానికి ప్రపంచ పోలీసు అమెరికానే ప్రధాన కారణం అన్నారు. అప్పటి వరకు ప్రపంచ పటంలోనే లేని ఇజ్రాయిల్కు పాలస్తీనా భూభాగంలో 55 శాతం యిచ్చేందుకు 1948లో ఐరాసలో అమెరికానే తీర్మానం చేయించిందన్నారు. మానవ హక్కులను కాలరాస్తూ, అంతర్జాతీయ న్యాయ చట్టాలను, ఐరాస ఒప్పందాలను ఉల్లంఘిస్తూ పాలస్తీనాలోని గాజా, వెస్ట్బ్యాంక్, జెరూసలేంలో భీభత్సాన్ని, రక్తపాతాన్ని సృష్టిస్తుంది. దీన్ని ప్రపంచ దేశ ప్రజలందరూ వ్యతిరేకించాలి అమెరికా అండతో ఇజ్రాయిల్ చేస్తున్న తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం" అన్నారు. పీడీఎస్ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. సురేష్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా యూదు దురహంకార ఇజ్రాయెల్ పాలస్తీనాపై దౌర్జన్యపూరితంగా వైమానిక, భూతల దాడులకు పాల్పడుతోంది. ఇజ్రాయెల్ దాడులను, దురాక్రమణను ఖండిస్తూ, తమ మాతృభూమి కోసం, స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం పోరాడుతున్న పాలస్తీనా ప్రజలకు విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామికవాదులు అండగా నిలవాలని పీడీఎస్ఓ పిలుపునిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జనసాహితి రాష్ట్ర అధ్యక్షులు దివికుమార్ సందేశం ఇవ్వగా, విజయవాడలోని అభ్యుదయవాదులు, ప్రజాస్వామికవాదులు మేధావులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీసీసీ ఓబీసీ సదస్సుకు తరలిరండి

విశాలాంధ్ర-మంగళగిరి : గుంటూరు ఏటుకూరు రోడ్డు వివాహ కన్వెన్షన్లో ఆది వారం జరిగే ఏపీసీసీ ఓబీసీ సదస్సుకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలోని బీసీలు తరలిరావాలని ఆ పార్టీ ఇంచార్జ్ షేక్ సలీం పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యా లయం వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరి వెళ్తారన్నారు. కావున పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కాపు సాధికారిక చైర్మన్ రేమిని శేట్టి హనుమంతరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొప్పాకుల కృష్ణా రావు చౌదరి, తాడేపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దర్శనపు శామ్యూల్, నాయకులు గోలి సాంబశివరావు, ఇష్టంశెట్టి శివాజీ పాల్గొన్నారు.

పెళ్లి కానుక అందజేత

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పట్టణ 27వ వార్డు మన్యెం వారి బజారు, పోతినేని మోహన్ రావు-వరలక్ష్మి దంపతుల కుమార్తె కీర్తి-సాయి కిరణ్ల వివాహా నికి హాజరైన టీడీపీ నాయకులు వారికి నారా లోకేష్ పంపిన పెళ్ళి కానుకను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షులు దామర్ల రాజు, మండల పార్టీ అధ్యక్షులు తోట పార్థసారథి, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, కారంపూడి అంకమ్మరావు, మున్నంగి శివ శేషయ్య, మాజేటి సూర్య వేణుగోపాల కృష్ణ శ్రేష్ఠ, రంగిశెట్టి నరేంద్ర, కోసూరి రాజశేఖర్, విన్నకోట శ్రీనివాసరావు, కోగంటి బాబి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలు

విశాలాంధ్ర-తాడేపల్లి : మణిపాల్ హాస్పిటల్ దేశంలోనే రెండవ అతిపెద్ద హెల్త్కేర్ సర్వీస్ ప్రొవైడర్, తాడేపల్లి పరిసర ప్రాంతంలో క్యాన్సర్ సంబంధింత వ్యాధులను గుర్తించడానికి ఆంకాలజీ బస్సు సర్వీస్ క్యాంపులను విజయవంతంగా నిర్వహిస్తోందని మణిపాల్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి అన్నారు. భారతదేశంలో గ్రామీణ ప్రాంతాల్లో అత్యంత సాధారణమైన క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ అని, ముందస్తుగా గుర్తించకపోతే, చికిత్స మరింత కష్టం అన్నారు. జీవనశలి మార్పులపై మహిళల్లో అవగాహన కల్పించడం వల్ల ఈ ట్రెండర్ పూర్తిగా తిప్పికొట్టవచ్చనని మణిపాల్ హాస్పిటల్ అభిప్రాయపడింది. క్యాన్సర్ దాని చికిత్స అవగాహన కల్పించేందుకు ప్రకాశం, గుంటూరు వంటి పొరుగు జిల్లాల నలుమూలల గుండా ప్రయాణిస్తూ ఐదు సంవత్సరాలుగా నడుస్తున్న ఆంకాలజీ బస్సు సర్వీస్ను కలిగి ఉన్నందుకు మేము సంతోషిస్తున్నాము. అవగాహన కల్పించడంతో పాటు, సరైన రోగ నిర్ధారణ, చికిత్స అందించడం ఆసుపత్రులకు అత్యవసరం. దీనిని రెండు విధాలుగా సాధించవచ్చు. ఒకటి సాధారణ క్లినికల్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్, 3డీ డిజిటల్ మామోగ్రఫీ టోమోసింథసిస్తో ప్రారంభ రోగ నిర్ధారణ. మణిపాల్ హాస్పిటల్, ఆంకాలజీ బస్సు సర్వీసుల ద్వారా ఈ సేవలను అందించడంలో నాయకత్వ పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉందని డాక్టర్ కంటిపూడి తెలిపారు.